# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

మంగళవారం | 5 | ఆగస్టు | 2025 | పేజీలు: 7






### భక్తుల సౌకార్యర్థం ప్రత్యేక ప్రసాదం కౌంటర్ ఏర్పాటు



5 లో

## అన్ని మున్సిపాలిటీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు

# అధిక ప్రాధాన్యతనివ్వాలి

స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కోసం
స్వయంగా సీఎం చంద్రబాబు
ప్రజల్లో అవగాహన
కల్పిస్తున్నారు

పొంగూరు నారాయణ,
పురపాలక మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి



3 లో

- విజయవాడ సెంట్రల్, మనం న్యూస్



5 లో

### మండలి వెంకట కృష్ణారావు

# చిరస్మరణీయులు

ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు

అవనిగడ్డలో ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

కృష్ణారావు కాంస్య విగ్రహానికి ఘన నివాళి అర్పించిన అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణారావు విగ్రహాలకు నేతల ఘన నివాళి

## దుర్గ గుడి హుండి ఆదాయం
## 3 కోట్ల 34 లక్షల 70 వేల 370 రూపాయలు



7 లో




2 లో

-విజయవాడ సెంట్రల్, మనం న్యూస్

### దేశభక్తిని పెంపొందించేలా

# హర్ ఘర్ తిరంగా

- ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకం ఎగురవేయాలి
- కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి
- పాఠశాలలను, హోటళ్ళను, వంతెనలు, డ్యాంలను విద్యుదీకరించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ



2 లో

# రైతు సంక్షేమమే ధ్యేయం



**మచిలీపట్నం, ఆగస్టు 4 (మనం న్యూస్):** మచిలీపట్నం శాసనసభ్యులు, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు మాన్యులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సోమవారం ఉదయం మచిలీపట్నం మండలంలోని గోకవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 750 క్వింటాళ్ల నాణ్యమైన వసిష్ఠ వేరుశనగ విత్తనాలను 12 గ్రామాల రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఒక్కొక్క రైతుకు 60 కిలోల చొప్పున విత్తనాలు ఇవ్వగా, మొత్తం 2500 బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి కావలసిన విత్తనాలను ఉచితంగాను, సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పంటల సాగు కోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. వ్యవసాయ సంయుక్త సంస్థలకు మనోహర్ మాట్లాడుతూ ఈ విత్తనాల పంపిణీ ద్వారా రైతులకు అధిక దిగుబడులు పొందే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఇలో మొదటి సంవత్సర విద్యార్థులకు తరగతులు ప్రారంభం



మైలవరం ఆగస్టు 04 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నూతన విద్యార్థిని, విద్యార్థులకు మొదటి సంవత్సర తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జి.శ్రీనివాస రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన ప్రసంగిస్తూ మైలవరం మరియు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు విద్యను విస్తరించాలని తమ కళాశాలను స్థాపించామని తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని మరియు విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరు టైమ్ మెయిటైన్ చేస్తూ కష్టపడి చదివితే వారి గోల్ ని సాధించగలరని తెలిపారు. కళాశాల కో - ఫౌండర్ హనరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి ఆన్ లైన్ లో మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లితండ్రులను, గురువులను గౌరవిస్తూ విద్యతో పాటు వినయాన్ని అలవరచుకొని తద్వారా త్వరితగతిన ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి ఆన్ లైన్ లో పాల్గొని తల్లి దండ్రులను, విద్యార్థులను ఉద్దేశించి కళాశాల లో సదుపాయాలు ముఖ్యం అని విద్యార్థులకు ఏ బ్రాంచి లో అయిన తమ కళాశాల నందు ప్లేస్ మెంట్ సదుపాయం కలదని, తమ కళాశాల ను ఎంపిక చేసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, మరియు కళాశాలలో లాబ్స్, డిజిటల్ లైబ్రరీ, ప్రతిభ కలిగిన అధ్యాపకులచే బోధన, వైఫై సౌకర్యం, ర్యాగింగ్ ఫ్రీ మరియు ఇతర మౌలిక సదుపాయాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థితి కి చేరుకోవాలని మరియు విద్యార్థి దశ నుంచే అన్ని రంగాలలో ముందుండాలని, తద్వారా సృజనాత్మక శక్తి ని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం లకిరెడ్డి ప్రసాద రెడ్డి తల్లి లకిరెడ్డి సరస్వతీ పేరున కళాశాల మొత్తం మీద టాపర్ గా నిలిచిన విద్యార్థిని కి 25,000/- ను మరియు ప్రతి విభాగంలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన 101 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయల చెక్కును జి.శ్రీనివాస రెడ్డి మరియు ప్రిన్సిపాల్ కె.అప్పారావు చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో యల్.బి.ఆర్.సి.టి ట్రస్టీ గోగులమూడి సాంబశివా రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి,డీన్స్, వివిధ విభాగాల విభాగాధిపతులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.


# సబ్సిడీ పశువుల దాణాను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**చందర్లపాడు, ఆగస్టు 4 .(మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సబ్సిడీ పైన పశువుల దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చందర్లపాడు మాజీ జడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్ తెలిపారు.చందర్లపాడు మండలంలోని పాతబెల్లంకొండవారిపాలెం గ్రామంలో వెటర్నరీ డాక్టర్లు వెంగళరావు,ప్రతిభ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ వాసిరెడ్డి ప్రసాద్ మరియు వార్డు మెంబర్లు చేతుల మీదుగా పాడి రైతులకు దాణాను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ పశు పోషణలో ప్రోటీన్లు పశువుకు అందించడం ద్వారా మెరుగైన పాలు ఉత్పత్తిని సాధించగలమని ,ఇందులో దాణా పాత్ర కీలకం అన్నారు.దీనిని గమనించిన ఎన్డీఏ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు దాణా అందించే కార్యక్రమమును చేపట్టడం జరిగిందన్నారు.దాణా ఒక్కొక్క బస్తా విలువ 1100/- రూ కాగా ఎస్సీలకు సబ్సిడీ 50 శాతం పోను 600/- రూపాయలకు ధరను నిర్ణయించడం జరిగిందన్నారు.ఎస్సీ పాడి రైతులకు 20 మందికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వడ్లమూడి లక్ష్మీనారాయణ,గద్దె హనుమంతరావు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యూరులో నవవధువు ఆత్మహత్య?






**ఉయ్యూరు ఆగస్టు 4 (మనం న్యూస్):** స్థానికంగా చైతన్య కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్న ఓ నవవధువు ఆత్మహత్య సంచలనం అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఉయ్యూరు ఆర్టీసీ బస్టాండ్ వెనుక నివాసం ఉంటున్న వర్రే శ్రీవిద్యను కంకిపాడు మండలం మండలం కుందేరు గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ కి ఇచ్చి నాలుగు నెలల క్రితం వివాహం చేశారు. అంగరంగ వైభవంగా అడిగిన కట్నకానుకలను ఇచ్చి వివాహం జరిపించారు. శ్రీ విద్య స్థానిక చైతన్య జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తుండగా, వరుణ్ కుమార్ మండలంలోని కల్వపాముల గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్నాడు. తొలుత కుందేరులోనే నివాసమున్న నూతన దంపతులు, కుటుంబ కలహాలు ఏర్పడటంతో నూతన దంపతులు ఉయ్యూరులోని బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఇలు తీసుకొని నివాసం ఉంటున్నారు. మాజీ ప్రేయసిని మరువలేక నిత్యం తాగి వచ్చి శ్రీవిద్యను హింసించేవాడని, ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆషాఢ మాసానికి ఇంటికి వచ్చిన కుమార్తె నాలుగు రోజుల క్రితమే తిరిగి అత్తింటికి వెళ్లిందని, ఈరోజు ఆమె మరణ వార్త వినవలసి వచ్చింది అని తల్లిదండ్రులు కన్నీరు అవుతున్నారు ఫ్యాన్ కు ఉరివేసుకుని ఉన్న కుమార్తెను చూసి లబోదిబోమన్నారు. ఆమె సూసైడ్ నోట్ ను వాట్సప్ ద్వారా అందుకున్న వారు అది చదివి తీవ్రంగా విలపిస్తున్నారు.జుట్టు పట్టుకుని నేలకేసి కొట్టి, వీపుపై పిడిగుద్దులు గుద్ది హింసిస్తున్నాడని, తల నేలకేసి కొట్టటంతో టైల్స్ కూడా పగిలిపోయినాయని ఆ లేఖలో పేర్కొంది. ఈ బాధ భరించలేను, ఇంటికి వచ్చి మీకు భారం కాలేనంటూ, నాన్నంటే నాకు చాలా ప్రేమ అని ఆయన జాగ్రత్తగా చూడమ్మా అంటూ, రాసిన ఆమె ఈసారి రాఖీ పండక్కి నేను ఉండలేను తమ్ముడు అంటూ ఆ లేఖలో రాసింది. కాగా సంఘటన సమాచారం అందుకున్న ఉయ్యూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి

- **జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ**



**మచిలీపట్నం, ఆగస్టు 04 (మనం న్యూస్):** ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# దేశభక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా


- **ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకం ఎగురవేయాలి**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 04 (మనం న్యూస్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. హర్ ఘర్ తిరంగా 2025 సందర్భంగా ప్రచార పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా జిల్లా అంతటా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 8 వరకు పాఠశాల, అన్ని విద్యా సంస్థలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ భవనాలను అలంకరించడం విద్యార్థులకు తిరంగా రంగోలి, తిరంగా రాఖీ మేకింగ్ వర్క్ షాప్స్ , తిరంగా వేవ్స్ అండ్ ట్రెండ్స్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 9 నుండి 12వ తేదీ వరకు తిరంగా మహోత్సవ్ పేరుతో ప్రజా ప్రతినిధులు , వి.ఐ.పి లు పాల్గొనేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని , ఇందులో స్థానిక ఉత్పత్తులతో డ్వాక్రా మహిళలతో తిరంగా కలర్ థీం తో ప్రత్యేక తిరంగా మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హర్ ఘర్ తిరంగా సెల్ఫీ బూత్ లను ఏర్పాటు చేయడం , ఫోటోలను www.harghartiranga.com వెబ్సైటు నందు అప్లోడ్ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరంగా బైక్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు తిరంగా యాత్ర 13 నుండి 15 వ తేదీ వరకు ప్రభుత్వ భవనాలను, ప్రాంగణాలను, హోటళ్ళను, వంతెనలు, డ్యాం లను విద్యుదీకరించి, అలంకరించి జాతీయ జెండాలను ఎగుర వేయడానికి సిద్ధం చేయాలన్నారు ఈ కార్యక్రమాలకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డి ఆర్ ఓ ఎం. లక్ష్మీనరసింహం, యువజన సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ ఎం.సుహాసిని పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు

- **వీఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్**



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 04 (మనం న్యూస్):**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 7, ఇంజనీరింగ్ 3, రెవెన్యూ 1, ఎస్టేట్ 4, హౌసింగ్ 2 మొత్తం కలిపి 17 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జున రావు, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, పి. సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు04 (మనం న్యూస్):** ప్రతిభ కలిగి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎందరో పేద విద్యార్థులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి తన సుజనా ఫౌండేషన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. పీజీ చదువుతున్న విద్యార్థికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం అందించారు. విజయవాడ ,చిట్టినగర్ కు చెందిన షేక్ గౌసియా బీటెక్ పూర్తి చేసి ఉన్నత చదువుల నిమిత్తం దుబాయ్ వెళ్లాలని నిశ్చయించుకుంది.. తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువు మధ్యలోనే ఆపవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక కూటమి నేతలు ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సోమవారం గౌసియాను భవానీపురంలోని ఎన్డీఏ కార్యాలయానికి పిలిపించారు. తన కుటుంబ పరిస్థితిని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సుజనా ఫౌండేషన్ ద్వారా రూ 20 వేలను ఆర్థిక సాయం అందించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి అండగా ఉంటారని ఆయన భరోసానిచ్చారు. అండగా నిలిచిన ఎమ్మెల్యే సుజనా కు విద్యార్థిని షేక్ గౌసియా ధన్యవాదములు తెలిపింది.


# ప్రతి కాంప్లెక్స్ కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండాలి

- **వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం**



**విజయవాడ పశ్చిమ, ఆగష్టు 04(మనం న్యూస్):** ప్రతి కాంప్లెక్స్ కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బీసెంట్ రోడ్, ఏలూరు రోడ్, లెనిన్ సెంటర్, జింఖానా గ్రౌండ్, అల్లూరి సీతారామరాజు పార్క్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రతి కాంప్లెక్స్ కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండేటట్టు అధికారులు నిర్ధారించాలని అన్నారు. నగర పాలక సంస్థవైతే సరిపడా మరుగుదొడ్లు ఉండాలని, ప్రైవేట్ కాంప్లెక్స్ లైతే వారు కూడా ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండేటట్టు చూసుకోవాలని లేనిచో నిర్మించు కోవాలని, అధికారులు కాంప్లెక్స్ అన్ని కాంప్లెక్స్ లు పరిశీలించి ప్రైవేట్ కాంప్లెక్స్ లలో మరుగుదొడ్లు లేకపోతే వారి ట్రేడ్ లైసెన్స్ లను క్యాన్సిల్ చేయాలన అన్నారు. నగర పరిధిలో కనీసం సర్కిల్ కి ఒకటి ఉండేటట్టు పింక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సర్కిల్ 3 పరిధిలో గల బెంజ్ సర్కిల్ లో ఉన్న పింక్ టాయిలెట్ లో మహిళలకు అవసరమైన వసతులు ఇంకా ఏమైనా ఉన్నచో వాటిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి. సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకటనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు లోగా అర్జీలకు పరిష్కారం చూపాలి



- **పిజిఆర్ఎస్ కు 147 వినతులు**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ**

**విజయవాడ సెంట్రల్, ఆగష్టు04 (మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అందే వినతులకు నిర్ణీత గొడవలోగా పరిష్కారం చూపాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. తొలుత పిజిఅర్ఎస్ ఆర్జీల పరిష్కారం పై శాఖల వారిగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో నమోదయ్యే అర్జీలు పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అధికారులు ప్రతి రోజు పిజిఅర్ఎస్ పోర్టల్ లాగిన్ అయి వారి శాఖకు సంబందించిన వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. అర్జీలను అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు అర్జిదారులతో మర్యాదగా మాట్లాడాలని, సవివరమైన ఎండార్సుమేంట్ ఇవ్వాలని, గడువు లోపలే వినతులకు పారదర్శక, నాణ్యమైన సమాధానాలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 147 అర్జీలు అందగా, రెవిన్యూ శాఖకు అత్యధికంగా 32.వినతులు అందాయన్నారు. పోలీస్ శాఖకు 23, విద్యాశాఖకు 21, ఎంఎయుడి14, పంచాయతీరాజ్ 11, వైద్య ఆరోగ్యశాఖ 9, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఐఎస్ కు 4, ఏపీ సిపిడిసిఎల్ 3, డిజబుల్ వెల్ఫేర్ 3, ఎంప్లాయిమెంట్ 3 జిఎస్డబ్ల్యూఎస్ 3 స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3 సివిల్ సప్లై 2, ఇరిగేషన్ 2 మార్కెటింగ్ 2, సోషల్ వెల్ఫేర్ 2, ట్రెజరీ 2 తో పాటు వ్యవసాయ, ఏపీఎస్ఆర్టీసీ, డిఆర్డిఏ, మైనార్టీ వెల్ఫేర్, ఆర్ డబ్ల్యు ఎస్, పొల్యూషన్ కంట్రోల్, ఎస్ఇ పులిచింతల, సర్వే శాఖలకు ఒక్కొక్క అర్జీ నమోదు అయ్యాయని కలెక్టర్ డా.లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహ, డిఆర్డిఏ పిడి ఏ ఎన్ వి నాంచారరావు, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి, జ్యోతి ఉన్నారు.

# ప్రతి చిన్నారికి అల్బెండజోల్ నులిపురుగు నివారణ మాత్రలు అందించాలి

- **నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ**



**విజయవాడ సెంట్రల్, ఆగష్టు04 (మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి చిన్నారికి అల్బెండజోల్ సులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలను తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. ఈనెల 12 వ తేదీన నిర్వహించనున్న నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డివార్మింగ్ డే) కార్యక్రమ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతున్న నులిపురుగులను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. నులిపురుగు నివారణకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తాయన్నారు. దీనిలో భాగంగా ఏడాది సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు లోపు ప్రతి చిన్నారికి అల్బెండజోల్ సులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేసేందుకు వైద్య అధికారులు రంగం సిద్ధం చేయడం జరిగిందన్నారు. విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ తదితర శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ పాఠశాల, కళాశాలలో నులిపురుగు నివారణ మందు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాత్ర వినియోగంలో వైద్య అధికారులు సూచనలు. సలహాలను పరిగణంలోకి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న చిన్నారులకు ఇతర మందులు వినియోగిస్తున్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రను ఇవ్వకూడదన్నారు. మాత్ర వేసే కేంద్రాలలో త్రాగునీటిని తప్పని సరిగా అందుబాటులో ఉంచాలన్నారు. మాత్రను చేతితో తాకరాదని కేవలం చెండాలతో మాత్రమే పిల్లలకు అందించాలన్నారు. నులిపురుగు వలన కలిగే దృష్ఫలితాలను తల్లితండ్రులకు వివరించి మాత్రలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాత్రలు వినియోగించిన కొంత మంది పిల్లలలో వికారం, వాంతులు, వంటి తాత్కాలిక ప్రభావాలు ఎదురవుతాయని ఇది ఏ మాత్రం ప్రమాద కారం కాదని, చికిత్స అందించి నివారించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ డిఆర్వో ఎమ్.లక్ష్మీనరసింహం డియం హెచ్వ డా. యం సుహాసిని, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ కె రుక్సానా గ్రామవార్డు సచివాలయాల జిల్లా అధికారి జి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం



**అవనిగడ్డ, ఆగష్ట్ 04 (మనం న్యూస్):** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో, ఈరోజు పులిగడ్డ గ్రామంలో , ఎఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిఅమలు గూర్చి వివరించి ప్రజలకు తెలియజేశారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందన్నారు,ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలవారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు,వృద్ధులు,విద్యార్థులు,యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటం తో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్ర్ర సుధాకర్, పర్చూరు దుర్గాప్రసాద్, ఘంటసాల రాజమోహన్రావు, అడపా శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, నాగిడి శివ నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, కమ్మిలి సుబ్రహ్మణ్యం, పెనుమాక రాజు, తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మండలి వెంకటకృష్ణారావుకి ఘన నివాళి



**అవనిగడ్డ, ఆగష్ట్ 04 (మనం న్యూస్):** దివిసీమ గాంధీ, మాజీ మంత్రివర్యులు మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా కోడూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి నియోజకవర్గ యువ నేత, మండలి వెంకటకృష్ణారావు మనవడు మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.మాజీ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరేగంగయ్య,అద్దంకి పాండురంగారావు, గొర్రెపర్తి శ్రీనివాసరావు,కోట రాంబాబు, తోట సోమశేఖర రావు,పూత బోయన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, తోట అశోక్, తాండు గంగాధర్ తోపాటు పలువురు వెంకటకృష్ణారావు అభిమానులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకలి బాధలు తీర్చడం కోసమే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు

- **తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్**



**ఉయ్యూరు, ఆగష్టు 4 (మనం న్యూస్):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాథరావు ఆధ్వర్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఇరవయ్యవ వార్డు లో మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు.ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పేదప్రజలు ఎవరూ కూడా ఆకలితో అలమటించకూడనే మంచి ఉద్దేశ్యంతోముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశారని కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను తీసివేసి పేదవారి కడుపు కొట్టారని అన్నారు,గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించారని,రాష్ట్ర వ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్ల ద్వారాపేదలకు ఐదు రూపాయలకే కూటమి ప్రభుత్వం భోజనం పెడుతుందని అన్నారు ప్రతి రోజూ మూడు పూటల అన్నా క్యాంటీన్లలో సుమారు రెండులక్షల మంది పేదలు భోజనం టిఫిన్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రఅఇఖ చైర్మెన్ కూనపరెడ్డి వాసు, చిరంజీవి,కౌన్సిలర్ సుధారాణి, శివాలయం చైర్మెన్ కుటుంబరావు, సయ్యద్ అజ్మతుల్లా, బూరెల నరేష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆయావార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పెనమలూరు ఆగష్టు 4 (మనం న్యూస్):** కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామం అన్నే రామ రామకోటేశ్వరరావు వదిన పెద్దకర్మ కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ తో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పులికామేశ్వరరావు పాల్గొని సంతాపం తెలిపారు.



# ఉపాధిహామీ క్షేత్ర స్థాయి సిబ్బంది సమావేశం





**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 4. ( మనం న్యూస్ ):** మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పధకం కార్యాలయం లో సోమవారం బాపులపాడు,గన్నవరం ఉంగుటూరు మండలాల క్షేత్ర స్తాయి సిబ్బంది సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫీల్ అసిస్టెంట్లు, సాంకేతిక సిబ్బంది, జూనియర్ ఇంజినీరులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జి ఇ, ఓ, టేగొగ్ మరియు జి ఇ ఓ ఫెన్సింగ్, ఎన్ ఎం ఎం ఎస్ ఫేస్ అటెండెన్స్ మరియు యుక్తాధర యాప్ ద్వారా పనుల గుర్తింపు అంచనాల తయారీచేయుట గురించి వివరించారు. బ్లూఫ్రాగ్ అప్లికేషన్ మీద ఒక్కరోజు శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి బాపులపాడు మండల ఎం డి ఓ తిరుమల త్రినాధ్, ఏ పి ఓ, ఎస్.అశోక్ కుమార్, డి ఆర్ పి, లు జె. జయప్రసాద్, జి. రామకృష్ణ, కె. నాగరాజు,ఉంగుటూరు, గన్నవరం మండల ఏ పి ఓ,లు టి. వినీలా, ఏ. పౌరాజు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 4 మనం న్యూస్):** నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు కు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ( ఎల్ ఓ సి ) సిఎంఆర్ఎఫ్ ద్వారా సాయం పొందుతున్న లబ్ధిదారులు, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి, వారు ఆరోగ్యం బాగుండాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆకాంక్షించారు.సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 32వ డివిజన్ అయోధ్యనగర్ కు చెందిన పేరుమల్ల పూర్ణచంద్రరావు కు 1 లక్ష 37871 రూపాయలు, పెందం శ్రీనివాసరావు కు 78,213 రూపాయలు, మేకతోటి రాజ్ కుమార్ కు 30,100 రూపాయలు మరియు 63వ డివిజన్ రాజీవ్ నగర్ కు చెందిన కుప్పనీటి కోటేశ్వరరావు కు 42,103 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది ( సీఎంఆర్ఎఫ్) చెక్కులనుప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు లబ్ధిదారులకు శాలువాలు కప్పి పట్టాలనుఅందజేశారు ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుంధి అని అత్యవసర పరిస్థితుల్లో ఉండి వైద్యం చేయించుకోలేని వారికిచేయూతనిస్తూ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రతిరోజు కూడా ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు పారదర్శకంగా ఎటువంటి అవినీతి జరగకుండా అందిస్తున్నామని అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్టానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు, అదేవిధంగా నియోజకవర్గంలో ప్రతి ప్రజా సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను 4వేల రూపాయలు చేశామని, కొత్త పింఛన్లు కూడా అందిస్తున్నాం అని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, మహిళా అభ్యున్నతి దిశగా పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని, మహిళలందరికీ ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని కూడా సిద్ధం చేసాం అని, రానున్న కాలంలో సెంట్రల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గం గ, సమస్యలు లేని నియోజకవర్గం గ తీర్చి దిద్దుతాం అని, ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే ఉంటే ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుందో చేసి చూపుతానని బొండా ఉమా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్రావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి శేషుబాబు, సెక్రటరీ ా నవీన్, ఇంచార్జ్ వెలగ సురేష్, 63వ డివిజన్ అధ్యక్షులు లాభా వైకుంఠం, సునీల్ పాల్గొన్నారు

# విజయవాడ ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారికి వెండి వస్తువులు సమర్పణ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 04 (మనం న్యూస్ ):** దుర్గామల్లేశ్వరుల సేవలో వినియోగించడానికి ప్రముఖ మృదంగ విద్వాంసులు, పద్మశ్రీ యల్లా వెంకటేశ్వరరావు 2 వెండి దీపపు కుందులు, పళ్లెం, చెంబు సమర్పించారు. దేవస్థానమునకు విచ్చేసి వెండి వస్తువులను ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనా నాయక్ కు అందించారు దాత కుటుంబీకులకు శ్రీ అమ్మవారి దర్శనం ఆశీర్వచనం ఏర్పాటు చేసి చిత్రపటం ప్రసాదాలను దేవస్థానం వారు అందించారు

# వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర యాప్) పై ప్రతినెల 5న అవగాహన ర్యాలీలను నిర్వహించాలి

- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ**



**విజయవాడ సెంట్రల్, ఆగస్టు04 (మనం న్యూస్):** ప్రతినెల 5వ తేదీన అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై అవగాహన ర్యాలీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో సోమవారం డిజిటల్ సేవలలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, దీనిలో భాగంగా 26 శాఖలకు చెందిన 530 కు పైగా సేవలు ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సాప్ 95523 00009 అనే నంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ఈ నెల 5వ తేదీ మంగళవారం నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించాలని, ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. అవగాహన ర్యాలీలలో విఆర్వోలు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు పాల్గొనాలని, అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లు వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతినెల 5వ తేదీ నిర్వహించే ర్యాలీలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశా ఆదేశించారు. పోస్టర్ విడుదల కార్యక్రమములో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి జ్యోతి, డిఆర్ డిఏ పిడి. ఏఎన్వి నాంచారరావు, ఉన్నారు.

# అన్ని మున్సిపాల్టీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

- **స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కోసం స్వయంగా సీఎం చంద్రబాబు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు**
- **పొంగూరు నారాయణ, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి**




**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 04 (మనం న్యూస్)** ఈ ఏడాది డిసెంబర్ చివరకల్లా రాష్ట్రాన్ని లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు... స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐఇసి , కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు... అనంతరం మీడియాతో మంత్రి పి. నారాయణ మాట్లాడాటుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు...చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలన్నారు... స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు, ప్రజలంతా కలిసి పనిచేయాలన్నారు... ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు... ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు... స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి సహకారం కావాలన్నారు... కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో అమలుచేసేలా చర్యలు చేపట్టాలన్నారు.... రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉందన్నారు... అవార్డులు పొందిన మున్సిపాల్టీల అధికారులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయారన్నారు. ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు.. మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు... రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లతో పాటు కొత్తగా కడప, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు... ఈ ప్లాంట్ లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్ యార్డ్ రహితంగా మారుతుందన్నారు. అలాగే ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం సీవరేజి ట్రీట్ మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటుచేస్తామన్నారు... అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు... గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. 2014-19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు.. దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్నారు. తిరిగి ఆ సంబంధాలు పునరుద్దరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు... సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారన్నారు. సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు.. .అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు... అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు... తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మున్సిపాల్టీల అభివృద్ధికి దేశం లో 3 అత్యుత్తమైన ఏజెన్సీలు గుర్తించి ఎంపిక చేశామన్నారు. 123 నగరాల్లో స్వచ్ఛత పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో 5 అవార్డ్ లు రావడం మనకు గర్వకారణమన్నారు. రాష్ట్రం లో ఒక రీసైక్లింగ్ పార్క్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లుతున్నామన్నారు. స్వచ్ఛ సేవలో నిధులు కొరత లేకుండా కేంద్రం, రాష్ట్రం నిధులు కేటాయిస్తోందన్నారు. ప్రతి నిత్యం పని ధ్యాసగా ఉండే నాయకులు చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ అని అన్నారు. స్వచ్ఛత కోసం దేశంలో ఉన్న ఒకే ఒక కొలమానం స్వచ్ఛ సర్వేక్షణ్ అని అన్నారు. ప్రతి సిటీ రిపోర్టు కార్డు ఆన్ లైన్ లో ఉన్నాయన్నారు. టాప్ ఫిఫ్టీలో రాష్ట్రం నుండి 6 నగరాలు ఉన్నాయన్నారు. దక్షణ భారత దేశంలో స్వచ్ఛతలో కొంత మేరకు మనం మెరుగ్గానే ఉన్నామన్నారు. రూ. 1146 కోట్ల బడ్జెట్ లో విశాఖ, విజయవాడ నగరాలే పారిశుధ్యంపై రూ. 340 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. జీవో ప్రకారం యూఎల్ బి లు తమ బడ్జెట్ లో 27 శాతం ఖర్చు చేయాలన్నారు. రూ. 100 కోట్లు పైగా చెత్త సేకరణకు డీజిల్ పై ఖర్చు చేస్తుంటే, విజయవాడలో వాహనాల డీజిల్ కోసం రూ. 30 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. వ్యయం తగ్గించే కార్యక్రమాల్లో భాగంగా 2,000 ఎలక్ట్రిక్ వెహికిల్స్ డోర్ టూ డోర్ చెత్త సేకరణ కోసం కొనుగోలు చేస్తున్నామన్నారు. మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలోని అయిదు నగరాలకు వచ్చాయన్నారు. సూరత్, లక్నో వంటి నగరాలు ఒకప్పుడు మురికి నగరాలు అయితే ఈరోజు అవి క్లీన్ సిటీలుగా తయారయ్యాయన్నారు. శానిటేషన్ అనేది ప్రభుత్వ కార్యక్రమం కాదు ప్రజల కార్యక్రమమే అన్నారు. అప్పుడే ఇలాంటి కార్యక్రమాలు సక్సెస్ అవుతాయన్నారు. ఈ కార్యక్రమం సక్సెస్ కావాలంటే పై నుండి కింది వరకూ అందరికి ట్రైనింగ్ అవ్వాలన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ సర్వేక్షణ్ పై ఏర్పాటు చేసిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్ లకు గతంలో నాయకత్వం వహించి ఈ కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. క్లీన్ స్టేట్ , గ్రీన్ స్టేట్ అనేది స్వర్ణాంధ్రకు ఎంతో అవసరమన్నారు. పురపాలక శాఖ సంచాలకులు పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు ఉదయమే మున్సాపాలిటీల్లో పనులను తనిఖీ చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మున్సిపాలిటీల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ సిబ్బందికి డెత్ ఇన్సూరెన్స్ వర్తించే విధంగా 20 లక్షల వరకు జనరల్ ఇన్సూరెన్స్ వర్తించే విధంగా యాక్సిస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ముందుగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు

# మండలి వెంకట కృష్ణారావు చిరస్మరణీయులు


- **ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు**
- **అవనిగడ్డలో ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు ప్రారంభం**
- **కృష్ణారావు కాంస్య విగ్రహానికి ఘన నివాళి అర్పించిన అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు**
- **ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణారావు విగ్రహాలకు నేతల ఘన నివాళి**

**అవనిగడ్డ ఆగస్ట్ 04(మనం న్యూస్):** ఉప్పెనకు ధ్వంసమైన దివిసీమను పునర్నిర్మించిన మండలి వెంకట కృష్ణారావు చిరస్మరణీయులని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. సోమవారం ఉదయం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన రఘురామ కృష్ణంరాజు, ఆత్మీయ అతిథులు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి వంతెన సెంటరులో మండలి వెంకట కృష్ణారావు కాంశ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీ క్షేత్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం, స్వచ్ఛంద రక్తదాన శిబిరం ప్రారంభించారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిధి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ ద్వారా ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగు వారందరిని ఏకం చేసిన మహనీయుడు మండలి వెంకట కృష్ణారావు అన్నారు. ఆయన స్ఫూర్తితో తెలుగు భాష పట్ల మక్కువతో మండలి బుద్ధప్రసాద్ చేస్తున్న కృషి గమనించి ఆయన పట్ల అభిమానం, గౌరవం, పవిత్ర భావన కలిగాయన్నారు. తండ్రి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న బుద్ధప్రసాద్ స్ఫూర్తి ప్రదాత అన్నారు. గత ప్రభుత్వంలో భాషను హరించే విధంగా నాటి ముఖ్యమంత్రి, పాలకులు ఆలోచించిన విధానంపై పార్లమెంటులో గళమెత్తి తాను చేసిన పోరాటం అనేక మలుపులు తిరిగి నాటి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వచ్చిందన్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం బుద్ధప్రసాద్ చేస్తున్న కృషికి తన వంతు సహకారం అందిస్తానని ప్రకటించారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ దివిసీమ ఉప్పెనకు అనేక గ్రామాలు కొట్టుకుపోయి వేలాదిమంది చనిపోయిన సమయంలో మండలి వెంకటకృష్ణారావు నెలల తరబడి ఇంటికి వెళ్ళకుండా సహాయక చర్యలు నిర్వహించి ప్రపంచం దృష్టిని ఆకర్షించి దేశ విదేశాల నుంచి సహాయాన్ని సమీకరించి దివిసీమను పునర్ నిర్మించారని తెలిపారు. తెలుగు భాషను కాపాడే కుటుంబంగా మండలి కుటుంబం తరతరాలుగా పనిచేస్తుందన్నారు. తరాలు గడచిన మరువలేని అజరామర కీర్తి మండలి వెంకటకృష్ణారావు సొంతమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి అంకితభావంతో కృషిచేసిన మండలి వెంకట కృష్ణారావు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. తెలుగుజాతి ఎక్కడ ఉన్నా తెలుగుజాతి కీర్తిని వ్యాప్తి చేసిన మహానుభావుడన్నారు. కృష్ణారావు అనేక పదవులకు వన్నె తెచ్చారన్నారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు పునాది వేశారన్నారు. విద్యారంగంలో మౌలిక అంశాలను స్పృశించి విజ్ఞానం వికాసంతో కూడిన విద్యను అందించాలనే తపన, సమాజంలో విద్యా వ్యాప్తి జరగాలని భావనతో మండలి వెంకట కృష్ణారావు పని చేశారన్నారు. తెలుగు జాతి, తెలుగు భాష కీర్తిని గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడన్నారు. కృష్ణారావు అనుసరించిన మానవతావాదం నేటి సమాజానికి అవసరం అన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కృష్ణారావు ఉప్పెన ధాటికి కకావికలమైన దివిసీమ పునర్నిర్మించి దివిసీమ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. కృష్ణారావు ఆదర్శాలతో బుద్ధప్రసాద్ అడుగుజాడల్లో నడుస్తామన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ దివిసీమ ఉప్పెన సహాయక చర్యల ద్వారా నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ప్రశంసలు అందుకున్న మండలి వెంకట కృష్ణారావు మహాశక్తి, మహర్షి, ఋషి అన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా బుద్ధప్రసాద్, మండలి రాజకీయ వారసునిగా వెంకట్రామ్ వెంకట కృష్ణారావు లెగసీని కొనసాగిస్తున్నారన్నారు. తెలుగు సంస్కృతి, భాష పరిరక్షణకు మండలి బుద్ధప్రసాద్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు. నందమూరి తారక రామారావు, పింగళి వెంకయ్య, మండలి వెంకట కృష్ణారావు లాంటి మహనీయులు జన్మించిన కృష్ణాజిల్లా ఎంతో గొప్పది అన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ 1977దివిసీమ ఉప్పెన సమయంలో మండలి వెంకట కృష్ణారావు సహాయక చర్యల్లో నిమగ్నమై చిక్కిపోయి, కన్నీళ్లు కార్చి కార్చి ముఖంపై కన్నీటి చారలు ఎండిపోయి, కళ్ళు లోతుకుపోయి అహోరాత్రులు శ్రమించిన తీరు నేటికీ మరువలేమన్నారు. ఆనాడు తాము తెనాలి నుంచి శాంతి మహిళా మండలి ద్వారా రెండు గ్రామాల్లో ఉప్పెన బాధితులకు సహాయం చేశామన్నారు. కృష్ణారావు ఎంతో పట్టుదల దీక్షతో దివిసీమను పునర్నిర్మించారని తెలిపారు. సమైక్యవాదిగా నిరాడంబర జీవిగా జీవితం సాగించిన మండలి వెంకటకృష్ణారావు తన బిడ్డలు, మనుమళ్లకు వారసత్వంగా ఆస్తిని కాకుండా సంస్కృతి, సంస్కారం, సభ్యత,



నిరాడంబరత అందించారన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి అన్నారు. ఉప్పెన సహాయక చర్యలతో దివిసీమకు గుర్తింపు తెచ్చిన మహనీయుడు అన్నారు. రాష్ట్ర మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ చెప్పిన మాటలను చేతలుగా మార్చగల శక్తి కలిగిన కొద్దిమంది నాయకుల్లో కృష్ణారావు ఒకరు అన్నారు. దివిసీమ ఉప్పెన సహాయక చర్యల్లో కాళ్లకు రక్తము చీము కారుతున్నా బ్యాండేజీలు కట్టుకొని సహాయక చర్యలు కొనసాగించిన గొప్ప సేవామూర్తి అన్నారు. దేశ విదేశాల నుంచి స్వచ్ఛంద సంస్థల సహాయాన్ని రప్పించి దివిసీమలో అనేక గ్రామాలు, రోడ్లు నిర్మించారన్నారు. మృదువైన ఆప్యాయతతో కూడిన మాటలతో నిరాడంబరంగా స్వచ్ఛంగా జీవించిన గొప్ప నేత కృష్ణారావు అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ నక్సలేట్ల భయం లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసిన ధీరోదాత్తుడు, మొనగాడు, మగాడు కృష్ణారావు అన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరిని హైదరాబాద్ రప్పించి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడం ద్వారా తెలుగు జాతి వికాసానికి, తెలుగు భాష ఔన్నత్యానికి విశేష కృషి చేశారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కృష్ణారావు చేసిన సంస్కరణలు నేటి పాలకులకు శిరోధార్యంగా నిలుస్తాయన్నారు. విద్యుత్ నియంత్రణ మండలి మాజీ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని పీవీ నరసింహారావు తన కుమారుడు పీవీ రంగారావు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో మండలి వెంకట కృష్ణారావు అమలు చేసిన విధానాలను కొనసాగించి మంచి పేరు తెచ్చుకోవాలని చేసిన సూచన మండలి వెంకట కృష్ణారావు స్థాయికి ప్రత్యక్ష నిదర్శనం అని తెలిపారు. సభలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ కార్యదర్శి వైకుంఠం ప్రభాకర చౌదరి, మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, కమ్మిలి విఠల్, పిఠాపురం ఆధ్యాత్మిక పీఠం అధినేత ఉమర్ అలీషా, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టీ.గౌరీ శంకర్, నెల్లూరు క్లాసికల్ తెలుగు సెంటర్ మాజీ డైరెక్టర్ మునిరత్నం నాయుడు, వివిధ రంగాల ప్రముఖులు డాక్టర్ గంధం వెంకట సుబ్బారావు, సానా రమేష్, నలిగిలి సుధారాణి, అల్లూరి జితేంద్ర దాస్, ఖిలాయ్ నుంచి రుద్రమూర్తి, బరంపురం నుంచి పూడిపెద్ది సత్యనారాయణ, చెన్నై కళా సుధా నుంచి బేతపూడి శ్రీనివాస్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ప్రసంగించారు. సభకు వచ్చిన అతిధులను నియోజకవర్గ యువ నాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండలి కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గం నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ఎంతమంది ప్రముఖులు పెద్దలు మండలి అభిమానులు, పార్టీలకు అతీతంగా నాయకులు తరలివచ్చారు.

## మోది, చంద్రబాబుల చిత్రపటాలకు పాలాభిషేకం



**మచిలీపట్నం, ఆగస్టు04 (మనం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ,పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని),వల్లభనేని బాలశౌరి కృషి వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి హైవే ప్రాజెక్టులకు వేలకోట్ల రూపాయల నిధులు మంజూరు అవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డేవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కృష్ణా జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని) ,వల్లభనేని బాలశౌరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా వీరంకి వెంకట గురుమూర్తి,లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో రహదారులకు మోక్షం కలిగిందన్నారు. అడిగిన వెంటనే రూ. 26వేల కోట్ల ప్రాజెక్టులకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గ్రీన్సిగ్నల్ ఇచ్చారని అన్నారు. ఏడాదిలో మరో రూ.1లక్ష కోట్లతో హైవే ప్రాజెక్టులు మంజూరు చేస్తామంటూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ఎంతో అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు వాటిని సరిచేస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను అభివృద్ధిపథంలోకి తీసుకువస్తూ దేశంలోనే ఏపీని మొదటిస్థానంలో నిలిపేందుకు విజనరీ నాయకుడు, నిత్యశ్రామికుడై కృషి చేస్తున్నారని కొనియాడారు.



## ఉచిత ప్రసాదము పంపిణీ స్కీమునకు విరాళం

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 (మనం న్యూస్ ):** శ్రీ బి నారాయణస్వామి నాయుడు లక్ష్మీ పొన్నమ్మ దంపతులు మనవడు గోపాలకృష్ణ మనుమడు భార్య గిరిజ కుమార్ వారి పేరు మీద అమీర్ పేట హైదరాబాద్ వాస్తవ్యులు ఉచిత ప్రసాదం పంపిణీ స్కీమునకు ఋ 1,50,000/- విరాళముగా ఆలయ కార్యనిర్వహణాధికారి వారి చేతికి అందజేసి అన్నారు

## భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రసాదం కౌంటర్ ప్రారభం



**విజయవాడపశ్చిమ, ఆగస్టు 4(మనంన్యూస్):** దుర్గగుడిలో భక్తుల సౌకర్యార్థం ఘాట్ రోడ్డు వద్ద కామదేను అమ్మవారి గుడి పక్కన నూతన ప్రత్యేక ప్రసాదం కౌంటర్ ప్రారంభించారు. భక్తులకు సులువుగా అందుబాటులోకి అమ్మవారి ప్రసాదము, ధరలు నియంతరణతొ కొబ్బరి కాయల విక్రయం, ఇదే కౌంటర్ లో వాహన పూజ టికెట్లు. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దేవస్థానంలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈ.వో వి.కె. శీనా నాయక్ చొరవతో మూడు సదుపాయాలతో కొత్త కౌంటర్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఇఒ తో పాటు వైదిక కమిటీ తరుపున స్థానాచార్యు లు శివప్రసాద్ శర్మ, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ నూతన కౌంటర్ ను ప్రారంభించారు.

### కొత్తగా ప్రారంభించబడిన కౌంటర్ మరియు వాటి ప్రయోజనాలు.

అమ్మవారి ప్రసాదములతో పాటుగా భక్తులకు ధరలు నియంత్రణతో పాటు కొబ్బరి కాయల విక్రయ కౌంటర్ అందుబాటులోనికి ప్రసాదాల కోసం అమ్మవారికి సమర్పించే కొబ్బరి కాయల కోసం భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఈ నూతన కౌంటర్ ఏర్పాటు చేయబడింది. ఇది భక్తులకు మరింత సులువుగా చేయడానికి దోహదపడుతుంది. ఇదే కౌంటర్ లో వాహన పూజ టికెట్లు భక్తులు తమ కొత్త వాహనాలకు పూజలు చేయించుకోవడానికి టికెట్లను కొనుగోలు చేయడాన్ని మరింత సులభతరం చేస్తుంది. ఈ చర్యలు భక్తులకు ఆలయ సందర్శన అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తాయని ఈ.వో. శీనా నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ పాలనాధికారులు భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. భక్తులు ఈ కొత్త సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల రిమాండ్




**తంగళ్ళపల్లి, ఆగస్టు 4 (మనం న్యూస్):** సిరిసిల్ల రూరల్ సిఐ కె. మొగిలి తెలిపిన వివరాల ప్రకారం నిన్న తంగళ్ళపల్లి ఎస్ఐ ఎం.ఉపేంద్ర చారి కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బంది యుక్తంగా తంగళ్ళపల్లి గ్రామ శివారు వద్ద గల స్మశాన వాటిక కు వెళ్లగా అక్కడ ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా వారిని పట్టుకుని విచారించగా గత కొంతకాలంగా తంగళ్ళపల్లి చుట్టుపక్కల గ్రామాలలో గంజాయి తాగేవారికి అమ్ముతున్నట్లుగా తెలిసింది. ప్రస్తుతం వీరి ఇద్దరు వద్ద నుండి 120 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని విచారణ అనంతరం ఇద్దరు నేరస్తులను సిఐ , సిరిసిల్ల కోర్టుకు రిమాండ్ కు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా సిఐ గంజాయి కేసులో నిందితులను చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న తంగళ్ళపల్లి ఎస్ఐ,ఏఎస్ఐ ఆర్ రవీందర్ ను కానిస్టేబుల్స్ అయినా నరేందర్, ప్రశాంత్, శ్రీకాంత్, సందీప్,అబ్బాస్ అలీ,రామ్మోహన్ లను ఈ సందర్భంగా అభినందించడం జరిగిందని సిఐ కె.మొగిలి తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

- పాల్గొన్న మండల అధ్యక్షులు ప్రవీణ్ జై కే టోనీ



**తంగళ్ళపల్లి ఆగస్టు 4 (మనం న్యూస్):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లకి పువ్వు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ నిరుపేదల స్వంతింటి కలను నెరవేర్చుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జెకె టోనీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాపెల్లి ఆనందం,మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి,కాంగ్రెస్ నాయకులు ఇటుకల్ మహేందర్, హౌసింగ్ ఏఈ అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ హాయంలోనే గ్రామాలు అభివృద్ధి

- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తల సిద్ధంగా ఉండాలి..
- సామాన్యుడిని సైతం గెలిపించే సత్తా బిజెపి కార్యకర్తలకు ఉంది
- బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్..

**చిగురుమామిడి, ఆగస్టు 4 (మనం న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి గ్రామగ్రామాన బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని,హుస్నాబాద్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ లో హుస్నాబాద్ నియోజకవర్గం స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో నే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని,గ్రామాలలో జరిగే అభివృద్ధికి నిధులు కేంద్రం నుండే వస్తున్నాయన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మోడీ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పేదలకు ఉపాధి కల్పిస్తున్నారని,పేదలు ఆకలితో అలమటించకుండా కరోనా సమయం నుండి ఉచితంగా బియ్యం ఇవ్వడంతో పేదరికం తగ్గుముఖం పట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు 42శాతం బీసీ రిజర్వేషన్ లో ముస్లిం లను కలిపి మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ అంటేనే మోసం అని ప్రజలు కాంగ్రెస్ ను నమ్మవద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, దురిశెట్టి సంపత్,బొమ్మగాని సతీష్,మాచర్ల కుమార్,ఖమ్మం వేంకటేశం,వెల్దండి రాజేంద్రప్రసాద్,కుడుతడి చిరంజీవి,వీరాచారి,పోలోజు సంతోష్,భూక్యా సంపత్ నాయక్,రామంచ మహేందర్రెడ్డి,జాలిగాం రమేష్,దెంచనాల శ్రీనివాస్,శ్రీ రామోజు శ్రీనివాస్,మంతుర్తి శ్రీకాంత్ తోపాటు 7మండలాల నుండి కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సింగరేణి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇప్పిస్తా

- ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్



**నస్పూర్, 4, ఆగస్ట్, ( మనం న్యూస్):** కార్మికుల సమస్యలను తెలుసుకోవడానికి త్వరలో సింగరేణి వ్యాప్తంగా యాత్రను చేపడుతామని , ఈ సంవత్సరం సింగరేణి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇప్పిస్తామని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ తెలిపారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై, ఐఎన్టీయూసీ చేపట్టబోయే కార్యక్రమాల గురించి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏఐటీయుసి విఫలమైందని, రాజకీయ జోక్యం వాళ్లే చేపిస్తూ తమ యూనియన్ ను విమర్శించడం సిగ్గు చేటన్నారు. జూలై 31 న వచ్చిన మెడికల్ బోర్డు ఫలితాలు చాలా అన్యాయమని, మైనింగ్ స్టాఫ్ అండర్ గ్రౌండ్ లో అన్ఫిట్ అయితే సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి అగ్రిమెంట్ అయిందంటూ సంబరాలు చేసిన ఏఐటీయుసి ఇప్పుడేం సమాధానం చెబుతుందనీ, ఏఐటీయుసి మోసం మరోసారి రుజువైందని, ఇంతవరకు సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ఎందుకు పెట్టలేదో ఏఐటీయుసి సమాధానం చెప్పాలని, 40 వేల కార్మికుల రక్షణ పై ఏఐటీయుసి కి ఉన్న బాధ్యతకు ఇదే నిదర్శనమన్నారు. ఏది ఏమైనా సొంతింటి కలను నిజం చేసి చూపిద్దాం, పేరక్స్ పై ఇన్కమ్ టాక్స్ తప్పక మాఫీ చేపిస్తాం. మారు పేర్ల మార్పిడి కై కృషి చేస్తున్నా మన్నారు. ఈ నెల 7న అన్ని గనులు డిపార్ట్మెంట్ ల పై, 14న సింగరేణి పరిరక్షణకై సింగరేణి వ్యాప్త ఆందోళనలకు ఐఎన్టీయూసీ శ్రేణులు సిద్ధంకావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ కేంద్ర కమిటి సీనియర్ ఉపాధ్యక్షుడు ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శులు ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ , డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గరిగ స్వామి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీ తిరుపతి రాజులు, జాయింట్ జనరల్ సెక్రెటరీ మిట్ట సూర్యనారాయణ,కేంద్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జీవన్, ఎస్ . ప్రకాష్ రావు, శంకర్ రావు, మిండ వేంకటి, నాయకులు బీమ్ రవి, ప్రవీణ్, చంద్ర మోహన్, సత్యనారాయణ, రంగు రాజశేఖర్, విజయ్, తిరుపతి, మంతెన సమరం తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాలు మానుకో ఎమ్మెల్యే సంజయ్



- పోలీసులను కార్యకర్తల వాడుకున్నది మీ తండ్రి కొడుకులు
- కోరుట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి నరసింగరావు

**కోరుట్ల ఆగస్టు 4 (మనం న్యూస్):** పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఎక్స్ వేదికగా ఆరోపించడం ఈ విషయంపై డిజిపి కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలపడం విడ్డురంగా ఉందని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అందరికీ స్వేచ్ఛను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని గత ప్రభుత్వ లాగా అక్రమ అరెస్టులు నిర్బంధాలు ప్రజా ప్రభుత్వం చేపట్టడం లేదని అన్నారు.మీ ప్రభుత్వం లో అప్పటి ప్రతి పక్ష నాయకులు అయిన మా నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి. భట్టి విక్రమార్క. శ్రీధర్ బాబు గార్లను కాళేశ్వరం ప్రాజెక్టు చూడటానికి వెళ్లిన అడ్డుకున్నది మీ ప్రభుత్వం కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసారని ఆయన గుర్తు చేశారు.కోరుట్ల ఎమ్మెల్యే ఇట్టి విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజల్ని పక్కదోవ పట్టించడం కోసం లేనిపోని ఆరోపణలు ప్రభుత్వం పై చేయడం మానుకోవాలన్నారు యూరియా పంపిణీకి జింక్ కొనుగోలుకు ముడిపెట్టే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులను పెడుతుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన యూరియా కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సుమారు 2166 మెట్రిట్ టన్నుల యూరియాను అధికంగా జూలై 31 నాటికి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిజంగానే పోలీసు వ్యవస్థను వాడుకోవాలనుకుంటే మీ బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై తిరిగే పరిస్థితి ఉండదన్నారు ఇప్పటికైనా అబద్ధాలు మానుకొని అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు.


# అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం



**మంచిర్యాల, 4, ఆగస్ట్, ( మనం న్యూస్):** అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని సమస్యలను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి కొండు బానే ష్ ప్రజావాణి లో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బలాన్ పూర్ గ్రామంలో సుమారు 150 మంది జనాభా కలిగిన ఆదివాసి గిరిజన నివసిస్తున్నారని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆ గ్రామాన్ని ఎవరు పట్టించుకోవడం లేదని, 2002 వరకు ఆ గ్రామంలో పాఠశాల ఉండేది పాఠశాల భవనము లేకపోవడం వలన ఒక మర్రిచెట్టు క్రింద పాటాలు నేర్చుకునే వారు భవనము లేకపోవడం వలన అక్కడ పాఠశాలను మూసివేశారన్నారు . అప్పటి నుంఛి ఇప్పటివరకు ఆ గ్రామంలో పాఠశాల అంగన్వాడి సెంటర్ లేదు చదువుకోవాలని ఆసక్తి ఉన్న కొంతమంది పిల్లలు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచిని గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వెళ్లి చదువుకుంటున్నారని, కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు చేనుకు వెళుతున్నారని, కొంతమంది ఇంటి వద్దనే మరికొందరు గురుకులాల్లో చదువుకుంటున్నారన్నారు . 20 మంది విద్యార్థులు ఉన్న పాటశాల లేకపోవడం కనీసం అంగన్వాడి సెంటర్ కూడా లేదని అంటే అధికారులు ప్రజాప్రతినిధులు పని విధానం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతి నిధులు చొరవ తీసుకొని పాఠశాల మంజూరు చేయాలని తరగతులు ప్రారంభించాలని ఆయన కోరారు

# రోడ్లపై కేజీ వీల్ ట్రాక్టర్స్‌ను పటుకున్న పోలీస్‌లు



**జూలపల్లి ఆగస్టు 4 (మనం న్యూస్):** జూలపల్లి పెద్దాపూర్ గ్రామ శివారులో కేజీ వీల్స్ రోడ్డుపై వెళ్తున్న పెద్దాపురం గ్రామానికి చెందిన బొజ్జ నవీన్ ట్రాక్టర్ అ్క 15 అో 6309 గ్రామ శివారులో ఆర్ అండ్ బి రోడ్డు పై కేజీ వీల్స్ వేసుకొని నడుపుతూ వెళ్తుండగా పోలీసులు పట్టుకొని ఎమ్మార్వో కి అప్పగించరు.ఈ సందర్భంగా ఎస్సై సనత్ కుమార్ మాట్లాడుతూ కోట్ల రూపాయలు పెట్టి ప్రభుత్వం రోడ్లు నిర్మిస్తుండగా కొంతమంది అట్టి రోడ్లను కేజీ వీల్స్ వాడుతూ ధ్వంసం చేస్తున్నారని మండలంలోని ట్రాక్టర్ యజమానులు ఎవరైనా కేజీ వీల్స్ వేసుకొని రోడ్లపైకి ఎక్కితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కేజ్విల్ ట్రాక్టర్స్ యజమానులు రోడ్డు ధ్వంసం కాకుండా ఉండేందుకు ఇనుప లేదా రబ్బరు వెడల్పు పట్టీలు చేసుకుని కేజీ వీల్స్ కి ధరించినట్లయితే రోడ్డు ధ్వంసం కాకుండా ఉంటుందని తెలిపారు.

# సూది మల్ల రవీంద్ర కు  కూటమి నేతలు నివాళులు

**కంకిపాడు ఆగస్టు 4 (మనం న్యూస్ ):** సుదిమళ్ళ రవీంద్ర హఠాన్మరణం తో  నియోజకవర్గం టీడీపీ కార్యాలయం లో రవీంద్ర సంస్మరణ సభ ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ ₹కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్సీ వైబీ రాజేంద్రప్రసాద్ జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పులికామేశ్వరరావు లు 'రవీంద్ర' చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు ఉయ్యూరు మార్కెట్ యార్డు చైర్మన్ కొండా ప్రవీణ్, యువత నేత బోడే వెంకట్రామ్ తో పాటు కీలక నేత తుమ్మలపల్లి హరికృష్ణ, షేక్ బుజ్జి, జనసేన నేతలు పులి కామేశ్వరరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్,స్టేట్ కమిటీ జనసేన పార్టీపెనమలూరు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



# దుర్గ గుడి హుండి ఆధాయం 3 కోట్ల 34 లక్షల 70 వేల 370 రూపాయలు

**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 04 (మనం న్యూస్)** విజయవాడ ఇంద్రకీలాద్రిపైన వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ దేవస్థానములో హుండీలు తెరచి లెక్కించగా సుమారు 19 రోజుల వ్యవదిలో నగదు రూ.3 కోట్ల,34 లక్షల 70 వేల 370 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఇఒ శీనా నాయక్ తెలిపారు. బంగారం 265 గ్రాములు, వెండి 7 కేజీలు కాగా రూ.2,000 పాత నోట్లు 7వచ్చినట్లు తెలిపారు. ఇవి కాకుండా విదేశీ మారక ద్రవ్యం కూడా దుర్గమ్మ హుండిలో భక్తులు వేశారు. వాటి వివరాలిలా ఉన్నాయి. 1. యుఎస్ ఎ డాలర్స్ -707, 2. ఇంగ్లాండ్ పౌండ్స్ - 130, 3. సింగపూర్ డాలర్స్ - 60, 4. ఆస్ట్రేలియా డాలర్స్ - 255, 5. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ది యునైటెడ్ అరభ్ ఎమిరేట్స్ దిరహమ్స్ 210, 6. సౌధీ రియల్స్ 11, 7.ఒమన్ బియాస లు- 400, 8. నేపాల్ రూపాయలు-340, 9.మలేషియా రింగిట్ లు- 120, 10. యురఫ్ యూరోస్ - 30, 11.కువైట్ దినార్ లు 13.1/3 , 12. ఒమన్ రియల్ 1, 13. కెనడా డార్లు 100 లుగా ఉన్నాయి. ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగగా, ఆలయ సహాయ కమిషనర్ సి హెచ్ రంగారావు, దేవాదాయ శాఖ అధికారులు, వన్ టౌన్, ఎస్. పి. ఎఫ్ పోలీసులు పర్యవేక్షణ చేశారు.



# రైతుల సమస్యల మీద కలక్టర్ కి వినతి పత్రం

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు04 (మనం న్యూస్)** సోమవారం నాడు ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏడుగురు వైసిపి నేతలు   రైతుల సమస్యల మీద కలక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో సంవత్సర కాలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. రైతులు సమస్యలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతుల సమస్యలను కలక్టర్ కి చెబితే ఆయనకే ఈ సమస్యలు తెలియకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎరువుల కొరత సృష్టించిందన్నారు. రైతులు పండించిన పంటలు రోడ్డు మీద పోసే పరిస్థితి వచ్చిందన్నారు. దళారుల నుంచి బ్లాక్ లో కొనాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. చంద్రబాబు రైతులను నట్టేట ముంచుతున్నాడని అన్నారు. వైసీపీ చెప్పిన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలన్నారు. రైతుల కోసం ఎక్కడికైనా వెళ్లి పోరాడతామన్నారు.





**పామర్రు ఆగస్టు 4 (మనం న్యూస్):**  పామర్రు టౌన్ లో జరిగిన రేయాన్షి డిజైనర్స్ షాపు నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే  వర్ల కుమార్ రాజా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. వి. బి రాజేంద్ర ప్రసాద్ వారితోపాటు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.